శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## మూడవరోజు మహాకుంభాభిషేక హోమాలు,పూజలు



**బుచ్చి ఏఫ్రిల్ 29 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి అమ్మవారి ఆలయం నందు మూడవరోజు మహాకుంభాభిషేకంకి సంబంధించి హోమాలు,పూజలు పెద్దఎత్తున నిర్వహించారు. దేవతా కళాకర్షణం, పూజా జపం, శ్రీవిద్యాహోమం,యాగశాల ప్రవేశం, పూజ లఘుపూర్ణాహుతి,సాయింత్రం దుర్గా సూక్తం, శ్రీసూక్తం,రక్షోఘ్నం, జపం,చండిహోమం,చండిపారాయణం, హోమాలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కొలన్‌రాజారెడ్డి,పూజితమ్మ దంపతులు వ్యవహారించారు.కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు ,కమీటి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్,తిరుమూరు సుప్రజ,గుమ్మ రఘురామయ్య, ఆములూరు విమల, గుంటూరు కామేశ్వరీ,బట్టేపాటి విజయమ్మ,ముంగర శివకుమార్, కాగొల్లు పద్మ, ఎక్స్ అఫిషియా సభ్యులు ఎస్ శశిశేఖర్‌శర్మ, పర్యవేక్షించారు.పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## బ్రహోత్సవాలకు ఆహ్వానం



**నెల్లూరు అర్బన్,ఏప్రిల్29,ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండలో వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ఏప్రిల్ 30వ తేదీ నుంచి మొదలుకానున్న వార్షిక బ్రహోత్సవాలు సందర్భంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్‌ని ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి,కార్యనిర్వహణాధికారి గిరికృష్ణ శాలువాతో సత్కరించి ఆహ్వాన ప్రతికను అందజేసి బ్రహోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు పామూరు మల్లికార్జునరెడ్డి,ప్రధాన అర్చకులు భాస్కరచార్యులు,అర్చకులు కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన



**సైదాపురం ఏఫ్రిల్ 29 ప్రభాతవార్త** ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద పంచాయితీరాజ్‌శాఖ ద్వారా మండల పరిధిలోని ఊటుకూరు వయా జోగుపల్లి మీదుగా చాగణంరాజుపాళెం వరకు 5 కోట్లా 92 లక్షల రూపాయాలతో జరుగుతున్న రోడ్డు నిర్మాణం పనులను పంచాయితీ రాజ్‌శాఖ ఎస్ఇ అశోక్ కుమార్ శనివారం పరిశీలించారు.ఆయన వెంట ఇఇ శ్రీనివాసులురెడ్డి,డిఇ ఏడుకొండలు, జెఇ మవేక్‌రెడ్డి, ఏఇఇ పిఆర్ దయాళ్,తదితరులున్నారు.

## సిఎం జగన్‌కే ప్రజల మద్దతు



**నెల్లూరు సిటీ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** మెగా పీపుల్ సర్వేలో సిఎం జగన్మోహన్‌రెడ్డికే ప్రజలు మద్దతు ప్రకటించారని రాష్ట్ర వ్యావసాయ,సహకార,మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. నెల్లూరు జిల్లా వైసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీలు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, బల్లికళ్యాణ్ చక్రవర్తి మేరిగ మురళి, నుడాచైర్మన్ ముక్కాల ధ్వారకానాథ్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి నలభైఐదు లక్షల కుటుంబాలను నాయకులు కలిశారన్నారు. కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ అని తెలిపారు.టిడిపి పాలన నచ్చకపోవడంతో 23సీట్లుకే మరిమితం అయ్యారని ఎద్దేవా చేసారు.

## మెగాలోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



**నెల్లూరుక్రైమ్,ఏప్రిల్29,ప్రభాతవార్త:** నగరంలోని కోర్టుసముదాయంలో జిల్లా ప్రధానన్యాయమూర్తి సి.యామిని శనివారం తనగదిలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగ ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతు ప్రతి మూడునెలలకోసారి నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను మేనెల 13వతేది నిర్వహిస్తామని తెలిపారు.ఈలోక్ అదాలత్‌లో క్రిమినల్,సివిల్,కుటుంబ వివాదాలు,భీమాకు సంబందించిన కేసులన్నింటిని పరిష్కరించే అవకాశం వుందని కావున ఈఅవకాశాన్ని ప్రతివక్కరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఇలాంటి కార్యక్రమాలలో కేసులు రాజీచేసుకోవడం వలన సమయంతోపాటు నగదుకూడ వృధాకాకుండ వుంటుందని అన్నారు.

ఈసారి జూనియర్ సివిల్ న్యాయమూర్తులు శిక్షణలో వున్నందున రెండు,మూడు ప్రాంతాలకు సంబందించి జాతీయ లోక్‌అదాలత్ బెంచ్ ఏర్పాటుచేశామని తెలిపారు.నాయుడుపేట,సూళ్ళూరుపేట,వెంకటగిరికి సంబందించిన కేసులను నాయుడుపేట కోర్టులో,ఆత్మకూరు,ఉదయగిరికి సంబందించి ఉదయగిరి కోర్టులో,కోట,గూడూరు ప్రాంతాలకు సంబందించి గూడూరు కోర్టులో ఏర్పాటుచేయబడిన జాతీయ లోక్ అదాలత్ బెంచ్‌లో పరిష్కరించుకోవచ్చుని వివరించారు.మిగతా బెంచ్‌లు ఎదావిధిగ పనిచేస్తాయని జిల్లా ప్రధానన్యాయమూర్తి స్పష్టంచేశారు.అదేవిదంగ మే13న జరిగే మెగ లోక్‌అదాలత్ కార్యక్రమంలో ఎక్కువ కేసులను పరిష్కరించుకునే విదంగ కక్షిదారులకు అవగాహన కల్పించి జిల్లాను మొదటిస్తానంలో నిలిచేవిదంగ కృషిచేయాలని పోలీసులకు సూచించారు.

## వెంకయ్యనాయుడుని సన్మానించిన మంత్రి కాకాణి



**వెంకటాచలం ఏప్రిల్ 29 ప్రభాతవార్త** భారత దేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయడుని వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో శనివారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. కోంత సేపు ఇద్దరు పలు విషయాలుపై ముచ్చటించారు.

# ప్రతి పేదవాడికి సంక్షేమ పధకాలు



**వెంకటాచలం ఏప్రిల్ 29 ప్రభాతవార్త** ప్రతి పేదవాడికి సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా ఇంటికి చేర్చుతున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కోన్నారు.మండల పరిదిలోని ఈదగాలి గ్రామంలో శనివారం సచివాలయం రైతు భరోసా కేంద్రాలను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు.అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ రాష్ట్ర జనరంజక పాలన పారదర్శక పాలన సాగుతుందన్నారు.ప్రతి కుటుంబానికి అండగా నిలవలసిన భాద్యత ఉందన్నారు.ఉద్యోగులు చేస్తున్న కుటలుంబ సభ్యులలో ఎవ్వరైనా ఉంటే వెంటనే అ కుటుంబాలను వేరు చేసిన కార్డు మంజూరు చేయాలని సిఎం అదేశాలు జారి చేయటం జరిగిందన్నారు.నేరుగా సమస్యలను ముఖ్యమంత్రికి తెలిపేందుకు జగనన్నకి చేపుతామనమే కార్యక్రము శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.గతంలో ప్రతి పక్షంలో శాసన సభ్యులుగా ఉన్న సమయంలో ప్రజలు అనేక సమస్యలు తెలిపేవారిని ఇప్పడు అలాంటి సమస్యలు ఎక్కవ కూడ రావడం లేదన్నారు.ఇడిమేపల్లి బ్రాంచ్ కెనాల్ పూర్తి చేయాలని శ్యామ్ సుందర్‌రెడ్డి కోరడంతో వెంటనే రైతులకు పంటలకు సాగునీటికి ఇబ్బంది లేకుండా వ్యవసాయ సీజన్‌లోపు కాలువను పూర్తి చేసిన రైతులకు సాగునీరు అందజేయటం జరిగిందన్నారు. గడప గడప కార్యక్రములో ప్రతి ఇంటికి వెళ్లీన ప్రజలు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఎక్కడ సమస్యలు లేకుండా ప్రజలకు పూర్తి స్దాయిలో గ్రామంలో మౌలిక వసతులు కల్పించామన్నారు.ఈదగాలి ఎంపీటిసి సభ్యులు వేమారెడ్డి రఘనందన్‌రెడ్డి ఆద్వర్యంలో ఈదగాలి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.గ్రామంలో గడప గడప కార్యక్రము నిర్వహించారు. చవటపాళెం సహకారం సంఘం చెర్మన్ వేమారెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి,వ్యవసాయశాఖ జేడి సుధాకర్‌రాజు, తహాశీల్దార్ కృష్ట,ఎంపీడివో సుస్మిత,ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి,వేమారెడ్డి రఘనందన్‌రెడ్డి, జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య తదితరులు పాల్గోన్నారు.

# అక్రమ లేఅవుట్లలో స్థలాలు కొనొద్దు, నిర్మాణాలు చేపట్టవద్దు



**కావలి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త** కావలి పట్టణ మున్సిపాల్టీ పరిధిలో వున్న అక్రమ లేఅవుట్లలో స్థలాలు కొనుగోలు చేసి నిర్మాణాలు చేపడితే ఇబ్బందులు పడతారని నెల్లూరు జిల్లా నుడా వైస్ చైర్మన్ టి.బాపిరెడ్డి హెచ్చరికలు చేశారు. నుడా పరిధిలో కావలి సమీపంలోని జమ్మలపాళెం వద్ద ఏర్పాటు చేసిన ఎంఐజి లేఅవుట్‌ను శనివారం నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అక్రమ లేఅవుట్లలో నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన కమిషనర్, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని హెచ్చరించారు. కావలి పట్టణంలో చట్టపరిధిలో నిర్మాణాలు చేపట్టకపోతే చర్యలు తప్పవన్నారు. మున్సిపల్ కమిషనర్‌కు, సంబంధిత అధికారులకు ఈ మేరకు నోటీసులు కూడా జారీ చేశామన్నారు. కావలి సమీపంలోని జమ్మలపాళెంలో ప్రతిష్టాకరంగా చేపడుతున్న ఎంఐజి లేఅవుట్‌లో ఇప్పటికే అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు పూర్తయ్యాయన్నారు. బిటి రోడ్డు, సిసి రోడ్డు, తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంక్ పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించడం జరిగిందన్నారు. ఉదయగిరి రోడ్డులోని ఎంఐజి లేఅవుట్‌లోకి వెళ్లేందుకు ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిన స్థల సేకరణ ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. కావలి పట్టణానికి అత్యంత దగ్గరలో వున్న ఈ ఎంఐజి లేఅవుట్‌లో స్థలాలు తీసుకొని ఇళ్లు నిర్మించుకుంటే హాయిగా వుంటుందన్న విషయాన్ని బాపిరెడ్డి తెలిపారు. అన్ని వసతులతో రూపొందిస్తున్న ఎంఐజి లేఅవుట్ అని తెలిపారు. ఆయన వెంట పబ్లిక్ హెల్త్ ఇఇ ఆలి, డిఇ విజయలక్ష్మి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## షాదీ మంజిల్ పరిశీలించిన కమిషనర్ వికాస్ మర్మత్



**నెల్లూరుకార్పొరేషన్,ఏప్రిల్29,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోటమిట్ట ప్రాంతంలో నూతనంగా నిర్మించిన షాదీ మంజిల్ ప్రాంగణాన్ని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులతో కలిసి శనివారం తనిఖీ చేశారు.వివిద అంతస్తుల్లో వివాహ వేడుకల కోసం చేసిన ఏర్పాట్లును,మౌళిక వసతులను కమిషనర్ స్వయంగా పరిశీలించారు.ప్రాంగణం అత్యంత పరిశుభ్రంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు.అనంతరం షాదీ మంజిల్‌ను నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం వారి నిర్వహణలోనే జరుగనున్నట్లు త్వరలోనే షాదీ మంజిల్ నిర్వహణకు సంబంధించిన నియమ,నిబంధనలు గురి ంచి వెల్లడిస్తామని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,రెవెన్యూ అధికారి సమద్,ఇంజనీరింగ్ విభాగం ఈఈ చంద్రయ్య, ఏఈ మాధవి పాల్గొన్నారు.

## నగదు ఇవ్వకుండా తిప్పుకుంటున్నారని మహిళల ఆందోళన



**మర్రిపాడు, ఏప్రిల్29ప్రభాతవార్త:** మర్రిపాడులోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో రైతులు, మహిళలు శనివారం ఆందోళనకు దిగారు. వారం రోజులుగా బ్యాంకుచుట్టూ తిరుగుతున్నా తమ ఖాతాలోని నగదు తమకు ఇవ్వకుండా తిప్పుకుంటూన్నారని ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. బ్యాంకులో నగదు లేదంటూ బ్యాకుం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిబ్బంది తీరుపై ఖాతాదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజు కూలి పనులు వదులుకొని బ్యాంకు చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో ఖాతాదారులకు నగదు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన మేయర్



**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్29,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా మేయర్ స్రవంతి జయవర్ధన్ శనివారం స్థానిక 33వ డివిజన్‌లోని వెంగళరావు నగర్‌ను కార్పొరేటర్ కరణం మంజుల నాయుడుతో కలిసి సందర్శించారు.అలాగే 33/2 సచివాలయ పరిధిలోని సి-బ్లాక్ పరిసర ప్రాంతాల్లో వీధులను పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు 33వ డివిజన్ వెంగళరావు నగర్ పారిశుధ్య నిర్వహణ పనులు పర్యవేక్షించామని తెలిపారు.చెత్త వ్యర్థాలను ఎక్కడా కూడా కనిపించకుండా ప్రణాళికాబద్ధంగా ఎప్పటికప్పుడు శుభ్రపరిచాలని అధికారులను ఆదేశించారు.ఎక్కడైనా చెత్త వ్యర్థాలు ఉంటే స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం ప్రజలతో మేయర్ ప్రత్యక్షంగా మాట్లాడుతూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.డివిజన్ పరిధిలోని పారిశుధ్య,తాగునీరు,వీధిదీపాలు,కుక్కలు,పందుల సంచారం వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మేయర్ ఆదేశించారు.ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.అనంతరం డివిజన్ కార్పొరేటర్ కరణం మంజుల నాయుడు మాట్లాడుతూ నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,మేయర్ల సహకారంతో డివిజన్ పరిధిలో ఏర్పాటు చేయవలసిన కరెంటు స్తంబాలు,రోడ్లు,డ్రైన్లను త్వరితగతిన పూర్తి చేస్తామని,డివిజన్లో ని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,అధికారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్నత విద్యతో పాటు సత్ప్రవర్తన వంటి లక్షణాలు అలవర్చుకోవాలి



**బిట్రగుంట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త** సమాజంలో విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత విద్యతో పాటు మంచి నడవడిక, సత్ప్రవర్తన కూడా అలవర్చుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ చెప్పారు. బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం రాత్రి జరిగిన కళాశాల 15వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య చదివిన విద్యార్థులకు ప్రస్తుతం మెరుగైన ఉపాధి అవకాశాలు వున్నాయని వాటితో పాటు సత్ప్రవర్తనతో రాణించగలిగితే వారి భవిష్యత్‌కు బంగారు బాట వేసుకున్నవారవుతారన్నారు. జిల్లాలో రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో అత్యున్నత ప్రమాణాలతో విద్యనందించడం శుభపరిణామమన్నారు. ఆంధ్ర యూనివర్శిటీ ఒంగోలు వైస్ ఛాన్స్‌లర్ యం.అంజిరెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పరంగా వస్తున్న నూతన టెక్నాలజీని అలవర్చుకొని ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. కేవలం విద్యకే సమయాన్ని కేటాయించకుండా అన్ని రంగాలలో విద్యార్థులు రాణించాలని ఆయన ఆకాంక్షించారు. కళాశాల కమిటీ చైర్మన్, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పేద, బడుగు వర్గాల వారికి ఉన్నత విద్యనందించాలనే ఉద్దేశంతో వెనుకబడిన కావలి నియోజకవర్గంలో ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఇక్కడ విద్యనభ్యసించిన వారు ఉన్నత ఉద్యోగాలు చేసుకుంటూ వారు పది మందికి ఉపయోగపడుతున్నందుకు ఎంతో గర్వంగా వుందన్నారు. అంతకుముందు కళాశాలలో ప్రతిభ కనపర్చిన విద్యార్థిని, విద్యార్థులకు జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, కళాశాల చైర్మన్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ప్రతిభా సర్టిఫికేట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో టెక్ మహేంద్ర హెచ్ఆర్ మేనేజర్ విశాలక్ష్మి, మైండ్‌ట్రీ సీనియర్ మేనేజర్ బాలాజీ, వర్చుసా హెచ్ఆర్సి మేనేజర్ అభిషేక్, కావలి ఆర్డీవో శీనానాయక్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్.రెడ్డి, డైరెక్టర్ రాజారెడ్డి, ఎవో ఆర్.వి.రమణారెడ్డి, అన్ని విభాగాలధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...**

కళాశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అబ్బురపరిచాయి. వివిధ వేషధారణలతో ఈ కార్యక్రమాల్ని నిర్వహించారు.

## నవోదయ ప్రవేశ పరీక్షలు పరిశీలన



**ఉదయగిరి ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జరుగుతున్న నవోదయ ఉమ్మడి ప్రవేశ పరీక్షలను ఎంఇఒ షేక్ మస్తాన్‌వలి పరిశీలించారు. నవోదయ ఉమ్మడి ప్రవేశ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు అని న్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలియజేశారు. ఈ పరీక్షలకు మొత్తం 240 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 166 మంది విద్యార్థులు హాజరైనట్లు 74 మంది విద్యార్థులు గైరు హాజరు అయినట్లు తెలియజేశారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు సానా శ్రీనివాసులురెడ్డి, మండలాధికారి పి హైజాక్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దారు కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు



**ఉదయగిరి ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఉదయగిరిలోని తహసిల్దారు కార్యాలయం వద్ద తహసిల్దారు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వేసవి కాలం సమీపిస్తున్న నేపద్యంలో ప్రతి ఒక్కరు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల పరిధిలో ఉండే ప్రజలు రైతులు వివిద పనుల దృష్ట్యా కార్యాలయానికి వచ్చినప్పుడు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో విఆర్ఒ బి.వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ సందాని, మండల సర్వేయర్ ,రామకృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీరాముని ఉత్సవాలు

**వింజమూరు, ఏప్రిల్29ప్రభాతవార్త:** వింజమూరు మండలం రావిపాడులోని సీతా, రామ ,లక్ష్మణ హనుమంత్ ఉత్సవాలకు శ్రీకారం చుట్టినట్లు ఉదయగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ దంతులూరి వెంకటేశ్వరరావు, ఆయన సతీమణి, మాజీ సర్పంచ్ రమాదేవి తెలిపారు. ఆదివారం అంకురార్పణ, సోమవారం గరుడసేవ, మంగళవారం తలంబ్రాలను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేశామన్నారు. ఈఉత్సవాలకు రావిపాడునుండి వివిధ ప్రాంతాలకు ఉద్యోగ, వ్యాపారాల కోసం వెళ్ళిన వారు తరలి వస్తారని , ఉత్సవాలను ఇంటిల్లిపాది కోలాహలంగా జరుపుకుంటారన్నారు.



## ఇంటిగ్రేటెడ్ శిక్షణకు తరలిన టి.డి.పి తమ్ముళ్ళు



**జలదంకి, ఏప్రేల్29, ప్రభాతవార్తః**జలదంకి మండల టి.డి.పినేతలు శనివారం కలిగిరికి తరలివెళ్ళారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించే ఇంటిగ్రేటెడ్ శిక్షణలో పాల్గొనేందుకు వారు వెళ్ళారు. పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్‌కమిటి ఇన్‌చార్జ్‌లు స్తానిక బస్టాండ్‌నుంచి పలు వాహనాలలో బయలుదేరారు. ఈసందర్భంగ నేతలు కంచర్ల వినోద్, మాదిరెడ్డి సుబ్బారెడ్డిలు మాట్లాడుతు పార్టీ అప్పగించిన భాద్యతలను తుచ తప్పకపాటించి మండలంలోన పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని వెల్లడించారు.

## విద్యార్థులకు కంటిపరీక్షలు

**వరికుంటపాడు, ఏప్రేల్29, ప్రభాతవార్తః** జిల్లా అందత్వ నివారణాసంస్థ ఆద్వర్యంలో తిమ్మారెడ్డిపల్లి ఉన్నతపాఠశాల విద్యార్థులకు శనివారం కంటిపరీక్షలు నిర్వహించారు. 24మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి అద్దాలు పంపిణిచేశారు. ఈసందర్భంగ ప్రదానోపాద్యాయుడు లక్ష్మీనరసింహప్రసాద్ మాట్లాడుతు విద్యార్థులకోసం ప్రభుత్వం కంటిపరీక్షలు నిర్వహించి అద్దాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. అలాగే వికలాంగుల విద్యార్థులకోసం ప్రత్యేక ఉపాద్యాయుడ్ని నియమించి ప్రతినిత్యం పర్యవేక్షిస్తు వారి అభివృద్ధికి కృషిచేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయుడు పి.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కాకర్లట్రస్ట్ సేవలు అభినందనీయం

**వరికుంటపాడు, ఏప్రేల్29, ప్రభాతవార్తః** కాకర్ల ట్రస్ట్ ఆద్వర్యంలో సంజీవిని ఆరోగ్యరధంద్వార వైద్యసేవలు అందించడం అభినందనీయమని తోటలచెరువుపల్లిగ్రామస్తులు అన్నారు. శనివారం ఆగ్రామంలో సంజీవిని ఆరోగ్యరథం ద్వార ఉచితవైద్యసేవలు అందించడంతో పాటు, ఉచితంగ మందులుకూడా పంపిణిచేశారు. అనంతరం తోటలచెరువుపల్లిగ్రామంలో నిర్మాణంలోవున్న శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం కొరకు అక్షరూపాయల చెక్కును కాకర్లట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ ఆలయకమిటి సభ్యులకు అందజేశారు. గ్రామస్తులు మూల వెంకటేశ్వర్లు, మూల మాల్యాద్రి, నాగేశ్వ రరావు, పగడాల మణి, సుంకే నరసింహులు, సుంకే మాలకొండయ్య, హజరత్తయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాదులకు, గుమస్తాలకు యూజర్ చార్జీలు సడలించాలి

**కావలి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** న్యాయవాదులకు, న్యాయవాద గుమస్తాలకు యూజర్ చార్జీలకు వెంటనే సడలింపు ఇవ్వాలని సామాజిక కార్యకర్త, న్యాయవాది ఐ.సాయిప్రసాద్ తెలిపారు. ఇటీవలకాలంలో కోర్టు ఫీ, నోటరీ స్టాంప్‌లపై రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో యూజర్ చార్జీలు వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు. జూనియర్ న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలకు వచ్చే అరకొర భత్యాలతో జీవనం సాగిస్తున్నారన్నారు. ఇటీవలకాలంలో కరోనా సమయంలో కోర్టులు సక్రమంగా నడవక వృత్తినే నమ్ముకొని భారంతో జీవితం సాగిస్తున్న న్యాయవాద గుమస్తాలకు ఈ యూజర్ చార్జీల వసూలు ఎంతగానో భారంపడుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో వసూలు చేస్తున్న యూజర్ చార్జీలు నిలిపివేసి న్యాయవాద గుమస్తాలకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు.

## ఉలవపాడు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**కావలి, ఏప్రిల్ 29 ప్రభాత వార్త** కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలం ఉలవపాళ్ళ జాతీయ రహదారిపై శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనలో కారు నుజ్జునుజ్జు అయింది. ఈ కారులో ప్రయాణిస్తున్న ఐదు మందిలో ఒకరు మృతి చెందగా నలుగురిని నెల్లూరులోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. వివరాలు ఇలావున్నాయి. గుంటూరు నుంచి స్నేహితులు కారులో నెల్లూరుకు వెళ్తున్నారు. మార్గమధ్యంలోని ఉలవపాళ్ళ జాతీయ రహదారిపై కంటైనర్‌ని ఈ కారు ఢీకొంది. ఈ సంఘటనలో విశాఖపట్నానికి చెందిన సూర్యప్రకాష్(30) మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. దగదర్తి ఎస్ఐ శెట్టిపల్లి సుమన్ సంఘటన ప్రదేశానికి పోలీసులతో తరలివెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## జగనన్నే మా భవిష్యత్ ముగింపు సమావేశం




**ఆత్మకూరు, ఏప్రిల్29ప్రభాతవార్త:** జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి శనివారంతో ముగింపు సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణ వైసిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ జడ్పీటిసి సభ్యులు, వైసిపి నాయకులు, ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య మాట్లాడుతూ ఈకార్యక్రమంలో దాదాపు 1.45కోట్ల కుటుంబాలు పాల్గొన్నాయని, 1.10కోట్ల మిస్‌డ్‌కాల్స్ అందుకున్నామని, మానమ్మకం నువ్వే జగన్ , జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమం రాజకీయ పార్టీలతో ఇంతవరకు ఏపార్టీ కూడా చేయని భవిష్యత్తులో ఏ పార్టీ కూడా చేయలేని ఒక గొప్ప కార్యక్రమమన్నారు. ఈసర్వే ద్వారా రాబోయే ఎన్నికల్లో కూడా జగనన్న అఖండ విజయాన్ని సాధించడం తథ్యమని , గజనన్న గెలుపు ను ఆపడం ఎవరి తరం కాదన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గోపారం వెంకటరమణమ్మ, సిండికేట్ ఫార్మర్స్ సొసైటీ చైర్మెన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, పార్టీ నాయకులు కొండా వెంకటేశ్వర్లు, జమీర్, అబ్దుల్లా, జమ్రు, మహబూబ్‌బాషా, పూసల వెంకటరమణయ్య, నియోజకవర్గంలోని ఆరు మంయడలాల ఇన్‌చార్జ్‌లు, జడ్పీటిసి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు , సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

## ఆసరా నగదు మాకేదయ్యా

**వరికుంటపాడు, ఏప్రేల్29, ప్రభాతవార్తః**ప్రతినెల సకాలంలో పొదుపునగదును చెల్లించినప్పటికి అదికారుల నిర్లక్ష్యమో ఏమో తెలియదుకాని వై.ఎస్.ఆర్ ఆసర నగదు తమఖాతాలలో జమకాలేదేందయ్య అంటు శనివారం తోటలచెరువుపల్లి గ్రామానికి చెందిన పలు పొదుపుసంఘాల మహిళలు గండిపాళెం ఆద్రప్రగతి బ్యాంక్ మేనేజర్ షోబన్‌బాబు ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. తోటలచెరువుపల్లి గ్రామంలో బ్యాంక్ సేవలపై నిర్వహించిన సదస్సులో మహిళలు ఆసరా నగదు రాలేదని నిరసన వ్యక్తంచేశారు. తాము అర్హులైనప్పటికి తమ ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమచేయకపోవడం దారుణమంటు మండిపడ్డారు. అనంతరం మేనేజర్ మాట్లాడుతు సమస్యను ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్ళి న్యాయం జరిగేలా చూస్తామని హామీఇచ్చారు. అలాగే కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ప్రదానమంత్రి జీవనజ్యోతి సురక్షయోజన పదకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఎన్ సునీల్‌కుమార్, వి.ఒ.ఎ స్మృతి, మెసెంజర్ చినకాసీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న బొగ్గులారీని ఢీకొన్న ఆయిల్ ట్యాంకర్



**మర్రిపాడు, ఏప్రిల్29ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై మర్రిపాడు సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నెల్లూరు నుండి కడపవైపు వెళుతున్న ఆయిల్ ట్యాంకర్ ఆగిఉన్న బొగ్గు లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో ట్యాంకర్ ముందుభాగం నుజ్జునుజ్జు అయ్యింది. ప్రమాదంలో లారీలో ఉన్న క్లీనర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఆయిల్ ట్యాంకర్ ప్రమాదానికి గురైందని సమాచారం అందుకున్న సమీప ప్రజలు భారీగా ఘటనా స్థలానికి చేరుకొని మానవత్వం మరిచి బిందెలు, క్యాన్లతో ఆయిల్ పట్టుకునేందుకు ఎగబడ్డారు. ట్యాంక్‌లోని ఆయిల్ రోడ్డుమీద పడి ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉండడంతో ఎస్ఐ విశ్వనాధరెడ్డి ఆయిల్ పడిన ప్రాంతంలో ఇసుకవేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు.

## జర్నలిస్టులపై దాడులు ఖండించాలి




**బుచ్చి ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** జర్నలిస్టులపై దాడిని ఖండించాలంటు బిజెపి, టిడిపి, సిపిఎం నాయకులు విలేఖర్లకు మద్దతుగా చెన్నూరురోడ్డులో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు నమామిగంగే రాష్ట్ర అద్యక్షులు మిడతల రమేష్, జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, టిడిపినాయకులు ఎం.వి శేషయ్య, సిపిఎం నాయకులు చల్లకొలుసు మల్లికార్జున మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెంలో విలేకరిపై దాడిని ఖండిస్తున్నట్లు తెలిపారు. మహిద్‌పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వంలో మీడియాపై అనేక చోట్ల దాడులు జరుగుతు న్నాయని ఆరోపించారు. మీడియాకే భద్రత కరువైతే ఈ ప్రభుత్వం సామాన్య ప్రజలకు ఏమి భద్రత కల్పిస్తుందని వారు ప్రశ్నించారు. పోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియాపై దాడులకు దిగిన వారు ఎంతటి వారైనా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. బస్టాండ్ సెంటర్ నుండి సిఐ కార్యాలయం వరకు నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు, బండ్ల కొండయ్య, జూగుంట పురుషోత్తమ్, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, నియోజకవర్గం టిడిపి దళితనాయకులు ఉసురుపాటి ప్రసాద్ , వల్లూరు శ్రీనివాసులు, వింజం మహేష్‌నాయుడు, మైనార్టీ నాయకులు అక్తర్ ,సిపిఎం నాయకులు చల్లకొలుసు మల్లికార్జున, బిజెపి నాయకులు రామిశెట్టి కళ్యాణ్, చేవూరు వినయ్‌నారాయణ, విలేఖర్ల మహేష్ ,ఆరీఫ్ ,కార్తిక్ ,స్వామి ,షఫి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మండల సాధారణ సర్వసభ్య సమావేశం




**అనంతసాగరం, ఏప్రిల్29ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో శనివారం ఎంపిడిఒ మధుసూధన్‌రావ్ ఆధ్వర్యంలో మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన గ్రామాల్లో ని సమస్యలపై అధికారులు, సర్పంచ్‌లతో చర్చించారు. ఈకార్యక్రమంలో అధికారులు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మీటింగ్ అనంతసాగరంలోనే నిర్వహించాలి

**అనంతసాగరం, ఏప్రిల్29 ప్రభాతవార్త:** అనంతసాగరం మండల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సమావేశాలను అనంతసాగరం మండల కేంద్రంలోనే నిర్వహించాలని సిఐటియు మండల కమిటీ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు నాగమణి, సునీత మాట్లాడుతూ అనంతసాగరం మండలానికి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ రావడం సంతోషకరమని. అయితే అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రాజెక్ట్ మీటింగ్‌లకు, సెక్టార్ మీటింగ్‌లకు ఆత్మకూరుకు పిలిచి అక్కడ నిర్వహించడం బాధాకరమని , దీనివలన అనేకమంది అంగన్‌వాడీ కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే అనంతసాగరం మండల కేంద్రంలో ప్రాజెక్ట్ ఆఫీసును ప్రారంభించి అంగన్‌వాడీ సమావేశాలుఅనంతసాగరంలో నే నిర్వహించాలని కోరారు. ఈ ప్రాజెక్ట్ విషయంలో గందరగోళం ఏర్పడిందని దానిని స్పష్టంగా అంగన్‌వాడీలకు తెలపాలన్నారు. ఈ విషయంలో అధికారులు చొరవ చూపి ప్రాజెక్ట్ సమస్యను పరిష్కరించాలన్నారు.

## సాంకేతపరంగా టిడిపి కార్యకర్తలు ముందుండాలి



**కలిగిరి, ఏప్రేల్ 29, ప్రభాతవార్త;** కలిసివచ్చేఅన్ని అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సాంకేతపరంగా టిడిపి కార్యకర్తలు క్లష్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జీలకు ఇంటిగ్రేట్ డిజటల్ శిక్షణా(ఆర్‌టియస్)మన టిడిపి హౌస్ మ్యాపింగ్ ఎలా చేయాలి అనేకార్యక్రమం కలిగిరి టిడిపి కార్యాలయంలో నిర్వహించడం జరిగిందని మాజీ శాసన సబ్యులు కంభం విజయ రామిరెడ్డి తెలిపారు. శనివారంఉదయగిరి టిడిపి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు ఆదేశాలమేరకు కలిగిరి క్యాంపుకార్యాలయంలో ఆర్‌టియస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా కంభం విజయ రామిరెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలుప్రజల్లోకి తీసుకువెళ్లేలా మన యాప్‌లను ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. అలాగే హౌస్ మ్యాపింగ్ పక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రస్తాయిలో రెండవ ర్యాంకులో ఉన్న మనం కొంత కష్టపడగలిగితే మొదటి స్తానానికి రావడం పెద్ద కష్టమైన పనికాదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు చెంచల్ బాబు యాదవ్, పార్లమెంట్ ఐటిడిపి అద్యక్షులు షేక్ రసూల్, ఆర్ టియస్ కోఆరడ్డినేర్ గొట్టిపాటి మనోరమ, ఉమాసాయిరాం, గద్దే రామక్రిష్ట, చీమల తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో కృష్ణచైతన్య విద్యార్థుల హవా



**నెలూ ్లరు, ఏఫ్రిల్ 29 ప్రభాతవార్త-విద్య :** శనివారం ఎన్‌టిఏ విడుదల చేసిన జెఈఈ మెయిన్ స ఫలితాల్లో ్ల నగరంలోని స్దానిక కృష్ణచైతన్య ఐఐటిప్రోగ్రామ్, కృష్ణచైతన య ఐన్‌స్టీన్ ప్రాంగణ విద్యార్ధులు అత్యంత్త ప్రతిభ కనపరిచి వారి హవాను కొనసాగించారు. జాతీయస్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షల్లో సిహెచ్.అశోక్‌రెడ్డి 99.40 పర్స ంటైల్‌తో ప్రధమస్ధానాన్ని కైవశం చేసుకోగా ఎం.వెంకటసుశాంత్, వై.సాయి శ్రీపాద లు 99.07తొ ద్వితీయస్థానాన్ని సాధించి సత్తా చాటారు. అలాగే కె.వెంకట శ్రీకృష్ణ 98.85 ,వి.రితిక ప్రసన్నలు 98.36 పర్స ంటైల్స్‌తో జాతీయస్ధాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్ధులకు స్ధానిక కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాసంస్ధల డైరెక్టర్లు ఆర్‌వి.కృష్ణారెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డిలు ఈ సందర ్భంగా మాట్లాడుతు తమ విద్యార్థులు జాతీయస్దాయిలో ప్రధమర్యాంకులు సాధించటం గర్వకారణమన్నారు. తమ విద్యార్థులు 10మందికి పైగా 95శాతం పర్స ంటైల్స్‌ను సొంతం చేసుకున్నారని, అలాగే 90కంటే ఎక్కువ పర్స ంటైల్స్‌ను 16మంది విద్యార్థులు, 80కిపైగా పర్స ంటైల్స్‌ను 26మంది విదా ్యర్థులు సొతం చేసుకోవటం జరిగిందన్నారు. కేవలం నెల్లూరుకే పరిమితమైన తమ విద్యాసంస్ధల నుండి జాతీయస్ధాయిలో ర్యాంకులు సొంతం చేసుకోవం చాలా సంతోషంగాఉందన్నారు. మరిన్ని ఉత్తమ ఫలితాలను సాధించేందుకు తమ విద్యాసంస్ధలు నూడిల్లీకి చెందిన ఆకాష్ వారితో కలిసి ఐఐటి జేఈఈ , నీట్ ఇంటిగ్రేటెట్ ప్రోగ్రామ్స్‌కు ఉత్తమ శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. పగడ్బందీ ప్రణాళిక, అన్నీ వసతులతో కూడిన ఏసీ క్యాంపస్, ఉత్తమమైనస్టడీ మెటీరియల్, అత్యుత్తమైన సాంకేతికతో విద్యాబోధన చేస్తున్నామన్నారు. ఇంతటి విజయాలు సాధించేందుకు కృషిచేసిన అందరికి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రానా ప్రమోద్‌రెడ్డి, జూనియర్ కళాశాల డీన్ సురేష్‌బాబు, అకడమిక్ డీన్ రాంగోపాల్‌రెడ్డి, అడ్మిన్ డీన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన జగన్‌కు పాలించే అర్హత లేదు



**నెల్లూరు, ఏఫ్రిల్29 ప్రభాతవార్త-విద్య:** రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని, ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన జగన్‌కు రాష్టాన్ని పాలించే అర్హత లేదని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక 7వ డివిజన్ నవాబుపేటలో పార్టీ జిల్లా అధ్యక్షులు మను క్రాంత్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జరుగుతున్న జనంకోసం జనసేన గడపగడపకు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆమె నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోని వచ్చిన నాల్లుగేళ్ల కాలంలో రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తుందన్నారు. అభివృద్ధి అంటే ఏంటో తెలియని పరిస్థితి రాష్ట్రంలో దాపురిందించని దుయ్యబట్టారు. ప్రజలను పాలించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. కార్మికులు, కర ్షకులు, పేద, బడుగు బలహీన వర్గాలవారు, కాంట్రాక్టర్స్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు , ఇలా అన్నీ వర్గా ల వారు జగన్ చేతకాని పాలతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మాట తప్పం, మడమ తిప్పం అని ప్రగలా ్భలు పలుకుతున్న వైకపా నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగ బృతి, జాబ్ క్యాలెండర్, సిపిఎస్ రద్దు, సంపూర్ణ మద్యపాన నిషేదం అంటూ ఇచ్చిన ఏ హామీలను నెరవేర్చలేదన్నారు. ఇష్టా ్టను సారంగా కల్తీ మధ్యాన్ని విక్రయిస్తూ ప్రజా జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతందని తెలిపారు. యువతకు ఉపాది అవకాశాలు లేక వలస వెల్లే పరిస్థిది ఏర్పడిందని, రాష్ట్రం గురించి, ప్రజల భవిష్యత్ గురి ంచి ఆలోచించే వారు రానున్న ఎన్నికల్లో వైకాపాకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ప్రజా శ్రేయస్సుకోసం విలాసవంతమైన జీవితాన్నివదిలి పార్టీని స్దాపించిన తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను రానున్న ఎన్నికలో ్లముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, సుందర్రామిరెడ్డి, ఆలియా తదితరులు పాల్గొన్నారు.

## కొండబిట్రగుంట దేవస్థానంలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



**బిట్రగుంట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థాన సన్నిధిలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.రాధాకృష్ణ శనివారం ప్రారంభించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతి శనివారం సుదూర ప్రాంతాల నుండి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో ఏర్పాటు చేయడం ఎంతైనా అభినందనీ యమన్నారు. తొలి రోజు ఈ చలివేంద్రానికి దాతలుగా రాచూరి వెంకయ్య, జయంపు అశోక్ వ్యవహరించారన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు ఒట్టూరు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం పంపిణీ



**బిట్రగుంట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త** బోగోలు మండలం కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో శనివారం పది మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార నిత్యావసర సరుకుల్ని విరాళాల ద్వారా సేకరించి పంపిణీ చేసినట్లు పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ సీమాతబాసు తెలిపారు. పిహెచ్‌సిలో ప్రధానమంత్రి టిబి ముక్తు భారత్ అభియాన్ కార్యక్రమం క్రింద ఈ పంపిణీ చేపట్టినట్లు ఆమె తెలిపారు. 2025 నాటికి క్షయ వ్యాధిని నిర్మూలించాలనే లక్ష్యంతో ఒక ఉద్యమంలాగా ఈ కార్యక్రమానికి ప్రచారం తలపెట్టాలని ప్రధానమంత్రి భావించారని అందులో భాగంగా ప్రజల్లోకి తీసుకెళ్లి విరాళాల రూపంలో సహాయాన్ని కోరి టిబి వ్యాధిగ్రస్తులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సులోచన, హెచ్ఇవో కృష్ణారెడ్డి, సూపర్‌వైజర్లు రమ, ఇలియాస్, మేరి తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాల వేగవంతంపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, ఏప్రిల్ 29ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యే విషయంలో నిర్లక్ష్యం చూపరాదని ఎంపీడీవో శ్రీహరి పేర్కొన్నారు. కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో శనివారం ఆయన ప్రత్యేకంగా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి లేఅవుట్‌లో రోజువారి లక్ష్యాలు నిర్ణయించుకుని అవి సకాలంలో పూర్తిచేసేలా లేఅవుట్ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఇటువంటి మంచి అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డీఈ జగదీశ్వరి, తదితరులు ఉన్నారు.

## వినూత్న పథకాల సృష్టికర్త జగన్‌మోహన్‌రెడ్డే



**కోవూరు, ఏప్రిల్ 29ప్రభాతవార్త :** భారత దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా వినూత్న పథకాను ప్రవే శపెట్టడమే కాకుండా అవి అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటి ముంగిటికే అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిదే అని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. జగనన్నే మానమ్మకం ఈ నెల 7 నుంచి 29 వరకు 1.20 కోట్లు పూర్తయిన సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి సూచనల మేరకు స్థానిక పార్టీ కార్యాలయం నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు శనివారం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆయన ఏ పథకం ప్రవేశపెట్టినా అది ఒక చరిత్రే అని, గతంలో పింఛన్ల కోస వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా ఇంటి వద్దకే పింఛన్లు అందించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఏ కార్యం చేపట్టినా ప్రసన్న కుమార్‌రెడ్డి ముందుంటారని, ఆయననే రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఇప్పటికే నిర్ణయించారన్నారు. ఇప్పటికే ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కోవూరు నియోజక వర్గంలో 66 వేల ఇళ్లు పూర్తిచేయడం జరిగిందని, ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆయనకు పూలవర్షంతో స్వాగతిస్తున్నారన్నారు.

**సెల్ఫీ రాజకీయాలు కోవూరులో చెల్లవు** కరోనా సమయంలోనూ, వరదల వచ్చిన సమయంలోనూ కనబడని టీడీపీ నాయకులు ప్రస్తుతం సెల్ఫీలతో వస్తున్నారని, వారి మాటలు కోవూరు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ఈ సెల్ఫీ రాజకీయాలు కోవూరులో చెల్లవని ఆయన ఘాటుగా విమర్శించారు. ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న సమయంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు దగ్గరుండి వారి సమస్యల్లో పాలు పంచుకుని పరిష్కరించామన్నారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ మానిఫెస్టోలో చెప్పిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రిదే అన్నారు. ఇప్పటికే ప్రజలు కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని నిర్ణయించు కున్నారన్నారు. కేవలం ప్రతిపక్షాలు తమ ఉనికిని కాపాడుకునేందుకే ప్రజల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. అనంతరం రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి.పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు జుబేర్, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నేతలు చిరంజీవి, అంజన్‌రావు, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, భాస్కర్, వెంకటేశ్వర్లు, పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## తోపుడు బండ్లు పంపిణీ



**కందుకూరు, ఏప్రిల్29, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో శనివారం రోజు పలువురికి తోపుడు బండ్లు పంపిణీ చేశారు. చిరువ్యాపారులు వ్యాపారం చేసుకునేందుకు రాజేష్ వారికి తోడ్పాటు అందించారు. ఈ కార్యక్రమంలో మంచియాల తులసిరామ్, ఎస్‌కె గౌస్‌భాషా, బడేసాహెబ్, దివి ప్రసాద్, టిడిపినేతలు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఫిజికల్ డైరెక్టర్ దేవికకు డాక్టరేట్



**కోవూరు, ఏప్రిల్ 29ప్రభాతవార్త :** కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఎం. దేవిక బాస్కెట్ బాల్‌కు సంబంధించిన సబ్మిట్ చేసిన థియిరీకి గానూ నాగార్జున యూనివర్శిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పట్టా పొందారు. డాక్టర్ పి. జాన్సన్ అందించిన సహకారంతో దేవిక 'ఎఫెక్ట్ ఆఫ్ హార్నెస్ ట్రెనింగ్ విత్ స్విస్‌బాల్ కోర్ ఎక్సర్సైజెస్ ప్రోగ్రామ్ ఆన్ సెలెక్టడ్ మోటార్ బయో కెమికల్ అండ్ స్కిల్ రిలేటెడ్ పర్ఫామెన్స్ వేరిబుల్స్ అ మాంగ్ మెన్ బాక్సెట్ బాల్ ప్లేయర్స్' అనే థియిరీపై అందించినందుకు గానూ దేవికకు గౌరవ డాక్టరేట్ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ పి. జాన్సన్ ఇచ్చిన పూర్తి సహకారంతో తాను ఈ గౌరవ డాక్టరేట్ పట్టాను పొందానని ఈ సందర్భంగా తెలిపారు. తమ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గౌరవ డాక్టరేట్ పట్టా పొందడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## విగ్రహాల రంగులకు రాధన్న వితరణ



**కోవూరు, ఏప్రిల్ 29ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు గ్రామంలో నిర్మాణం చేసిన ఆంజనేయస్వామి విగ్రహానికి కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి రంగుల నిమిత్తం సంబంధిత కమిటీ సభ్యులకు రూ. 10 వేలను అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రాధాకృష్ణారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్‌స్వామి తదితరులు ఉన్నారు.

## ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డే



**కోవూరు, ఏప్రిల్ 29ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డినే అని ఇప్పటికే ప్రజలు నిర్ణయించుకున్నారని, ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా రానున్నది వైసీపీ ప్రభుత్వమేనని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పాటూరు సచివాలయ పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసిన సచివాలయ కన్వీనర్లు విజయసేనారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు మల్లికార్జున, ఆదిపరెడ్డిలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## బాధ్యతగా విధులు నిర్వహించాలి



**పడుగుపాడు ( కోవూరు), ఏప్రిల్ 29ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసిన లక్ష్యాన్ని ప్రతి ఉద్యోగి పూర్తి స్థాయిలో తెలుసుకుని బాధ్యతగా విధులు నిర్వహించాలని కోవూరు తహసీల్దార్ ఎం. పద్మజ తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు సచివాలయం-3 ను శనివారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సచివాలయ ఉద్యోగి ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా స్పందనలో వచ్చే అర్జీలకు తగు పరిష్కారాన్ని చూపేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమె సచివాలయ ఉద్యోగులకు పలు సూచనలు చేశారు.

## జగనన్నే మా భవిష్యత్తు వినూత్న కార్యక్రమం



**కోవూరు, ఏప్రిల్ 29ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కు రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి అధికార పీఠం ఎక్కడం ఖాయమని డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామంలో శనివారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరికీ పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ షేక్ అహ్మద్, వారునడ సభ్యుడు షేక్ రఫీ, సచివాలయ కన్వీనర్ రాధాకృష్ణ, తదితరులు ఉన్నారు.

## మేయర్‌పై దాడి అమానుషం



**నెల్లూరు ఏప్రిల్ 29, ప్రభాతవార్త-వైద్యం** నగర ప్రథమపౌరురాలు పొట్లూరి.స్రవంతిపై దాడి చేయడం అమానుషమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం.సుబ్బారావు మండిపడ్డారు. శనివారం నగరంలోని 47వ డివిజనులోని నారాయణరావుపేట, కామాటివీధి, కొరడావీధిలలో సుబ్బారావు ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ పాలనలో జగన్ ప్రజా వ్యతిరేక విధానాలపై స్థానికుల బాధలను ధర్మవరానికి తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేయర్‌పై దాడి చేసిన వైసీపీ నాయకులకు దిశ చట్టం వర్తించదాని సుబ్బారావు ప్రశ్నించారు. ఈ వైసీపీ బానిస సంకెళ్ళ నుండి విముక్తి కలగాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. అందుకు ప్రజల తరపున టీడీపీ చేస్తున్న పోరాటానికి ప్రతి ఒక్కరు మద్దతుగా 9261292612 నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజల్లో జగన్ పాలనతో అభద్రతభావం నెలకొందని, చంద్రబాబు పాలన కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కేసీ.భాస్కర్, మహంకాళి.వెంకటరమణ, పి.రమేష్, వి.చంద్ర, సురేంద్రసింగ్, సిద్దకళాచారి, మన్నారు.స్వామి, మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీకి ఘన సన్మానం



**కోవూరు, ఏప్రిల్ 29ప్రభాతవార్త :** రాష్ట్ర స్మాష్ రాకెట్ మహిళా జట్టుకు క్రీడాదుస్తులు అందించడమే కాకుండా ప్రత్యేకంగా జట్టు విజయానికి తోడ్పడిన కోవూరు మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతిని శనివారం ఆమె కార్యాలయంలో స్మాష్ రాకెట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం. దేవిక శాలువా, మెమెంటోతో ఘనంగా సన్మానం చేశారు. అడగగానే ఎంపీపీ ఇచ్చిన చొరవ తమకెంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కల్పన, ఉపాధ్యాయులు గీతామాధురి, టి. జ్యోతి, తదితరులు ఉన్నారు.

## జగనన్న పాలనకు విశేష ఆదరణ



**సంగం ఏప్రిల్ 29 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో మానమ్మకం నువ్వే జగన్-మాభవిష్యత్ నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతు ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి పాలనను విశేషంగా ఆదరిస్తున్నారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమరావతిలో బటన్ నొక్కితే నేరుగా అకౌంట్‌లో పడుతుందని ఈ విధానం ఇంత వరకు ఏప్రభుత్వం చేయలేదని అన్నారు. 2024 లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కానున్నారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా తన్నీరు నరసింహులు గృహసారదులు దొర్నాదుల వెంకటేశ్వర్లు, మన్నెపల్లి శ్రీనివాసులు, అందే కుమారి, జమ్ముల మాధురి, ,సిద్దం హేమలత, కరేటి పెంచలరావు, మారెళ్ల పెంచలయ్య, పాల్గొన్నారు.

## కాకర్ల చారిటబుల్‌ట్రస్టు నేతృత్వంలో పౌష్టికాహార పంపిణి



**ఉదయగిరి ఏఫ్రిల్ 29 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ప్రభుత్వ వైద్యశాల నందు క్షయ వ్యాధికి చికిత్స పొందుతున్న వ్యాధి గ్రస్తులకు కాకర్ల చారిటబుల్ ట్రస్టు తరపున నెలకు సరిపడు పౌష్టికాహారం అందించారు. మండలంలో మొట్ట మొదటి సారిగా ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కాకర్ల సురేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి విడతగా గండిపాళెం గ్రామం ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స పొందుతున్న వ్యాధి గ్రస్తులకు కూడా డాక్టర్ శివకల్పనారెడ్డిద్వారా పౌష్టికాహారం పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ట్రస్టు ప్రతినిదులు మన్సూర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తీరుమారని సచివాలయాలు...
## తహసిల్‌దార్ తనిఖీలో కనిపించిన అదేనిర్లక్ష్యం



**జలదంకి, ఏప్రేల్29, ప్రభాతవార్తః** జలదంకి సచివాలయ పనితీరులో ఏమాత్రం పురోగతి కనిపించ డం లేదు ఉన్నతాదికారులు రానీ, స్థానికాధికారులు విజిట్‌చే యనీయ్ మాకేంటి ,మేమింతే అన్నట్లు వుంది వారిదోరణి. నిన్నగాక మొన్న కావలి ఆర్.డి.ఒ శీనానాయక్ ఆకశ్మిక తనిఖీచేసి ఆగ్రహం వ్యక్తంచేసిన విషయం విదితమే శనివారం తహసీల్దార్ సి.హెచ్ పద్మావతి మరోమారు తనిఖీలు నిర్వహించి విశ్మయం వ్యక్తంచేశారు. ఆర్.డి.ఒ స్వయంగ పద్దతిమా ర్చుకోండని సూసించిన వీరేంటని ముక్కున వేలేసుకున్నారు. మొదటిగా తహసీల్‌దరార్ ఒకటవ సచివాలయాన్ని పరిశీలించారు. అయితే రికార్డుల నిర్వహణ, అపరిశుభ్రత, సిబ్బంది లేకపోవడం ఆమె గుర్తించింది .సంక్షేమ, అభివృద్ది పదకాల కాలండర్‌లు కార్యాలయాంలో మొక్కుబడిగా ఆవిష్కరించిన విదం కనిపించింది. ఒక్క డిజిటల్ అసిస్టెంటు తప్ప ఎవరు కార్యాలయంలో లేకపోవడంపై తహసీల్‌దార్ ప్రశ్నించింది. పరిసరాల అపరిశుభ్రత యదాతదా అన్నట్లుగవుంది. దీంతో ఆమె ఆర్.డి.ఒ ఆదేశాలను కూడా పెడచెవిన పెడతారాని ఆగ్రహం వ్యక్తంచేసింది. కార్యదర్శి వెంకటేశ్వర్లునుగూర్చి వాకబుచేసింది. డిజిటల్ అసిస్టెంటు ఫోన్‌ద్వారా విషయం తెలియజేశాడు. రికార్డుల నిర్వహణఇలాగేనా, కనీసం డస్టుబిన్‌కూడా ఏర్పాటుచేయలేరా, ఏమిటండి ఇది అంటు పెదవివిరిచింది. అనంతరం రెండవ సచివాలయానికి వెళ్ళింది అక్కడకూడా సేమ్ సుచ్‌వేషన్ ఒకగదిలోనైతే రికార్డులు చెల్లాచెదురుగ పడివుండడంపై ప్రశ్నించింది. ఆశ్చర్యపరచే విషయమేమిటంటే ఒక రికార్డులో అప్పటికప్పుడు గీతలు కొట్టి కాలంలు సిద్దంచేస్తుండడం కనిపించింది. అన్నీ గమనించిన తహసీల్‌దార్ మండల హెడ్‌క్వాటర్‌లోని సచివాలయాల పనితీరు ఇంత అద్వాన్నంగ వుండడం మీబాధ్యతారాహిత్యాన్ని సూచిస్తుంది, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యంకాదు, పనితీరు మార్చుకోకపోతే చర్యలుతప్పవని హెచ్చరించడం గమనార్హం.

## కోరంలేక వాయిదాపడ్డ పంచాయతి సమావేశం



**జలదంకి, ఏప్రేల్29, ప్రభాతవార్తః** జలదంకి పంచాయతి కార్యవర్గ సమావేశం కోరంలేక వాయిదాపడింది .స్తానిక సచివాలయ సమావేశపు మందిరంలో శనివారం జరుపతలపెట్టిన సమావేశానికి నిర్ణీత గడువు లోపల నలుగురు సభ్యులు మాత్రమే హాజరవడంతో వాయిదావేశారు. తిరిగి ఎపుడు నిర్వహించేది ప్రక టిస్తామని కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు. దీంతో విచ్చేసిన సభ్యులు ఉసూరుమంటు వెళ్ళిపో యారు. సమా చారం లేకుండా సభ్యులు ఎలాహాజరవుతారు...పంచాయతీ సమావేశం గూర్చిన సమాచారం సభ్యులకు అందకనే హాజరుకాలేదని పంచాయతి ఉపసర్పంచ్‌కూరపాటి మాలకొండారెడ్డి అన్నారు. పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్లు ఒక వర్గానికి కొమ్ముకాస్తు మరోవర్గాన్ని తూలనాడడం వల్ల ఈదుస్తితి దాపురించిందని పెదవి విరిచాడు. సభ్యులకు సమాచారం పోస్టుద్వారా పంపిస్తారని అవిఅందేటప్పటికి పుణ్యకాలం కాస్త పూర్తవుతుందని ఇదేనాపద్దతని ప్రశ్నించాడు, మొదటినుంచి ఆయన నైజమదని ఇకపంచా యతీ అభివృద్ది ఎలాసాధ్యపడుతుందని అన్నారు. కార్యదర్శి నిర్వాకంపై పైఅదికారులకు ఫిర్యాదుచేస్తామని మాలకొండారెడ్డి ఈసందర్భంగ తెలియజేశాడు.

## నాడు,నేడు పనుల నాణ్యతాప్రమాణాల పరిశీలన



**జలదంకి, ఏప్రేల్29, ప్రభాతవార్తః** జలదంకి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు, నేడుకింద చేపట్టివున్న అదనపు తరగతి గదుల నాణ్యతాప్రమాణాలను పరిశీలించారు. పనులు నాసిరకంగ వున్నాయని ఇటీవల మండ లాధ్యక్షుడు గోచిపాతల వెంకట రమణయ్య ఆగ్రహం వ్యక్తంచేసిన సంగతి విదితమే దీనిని పురష్కరించుకొని శనివారం క్వాలిటి నిపుణుడ్ని పిలిపించారు. ఎం.పి.పి వెంకటరమణయ్య, ఎ.ఇ రాఘవ, ఎం.ఇ.ఒ శ్రీధర్, పాఠశాల ప్రదానోపాధ్యాయుడు కొండారెడ్డివిద్యాకమిటి చైర్మన్ దగుమాటి శ్రీకాంత్‌రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంటు మహేష్‌ల సమక్షంలో ప్రత్యేకపరికరంతో పిల్లర్లను పరిశీంచారు నిర్దారణ ప్రమాణాలు ఉన్నట్లు పరికరం రీడింగ్‌ద్వార రుజువైంది. దీంతో అందరు సంతృప్తి వ్యక్తంచేశారు. మిగతాపనులుకూడా సక్రమ పర్యవేక్షణతో చేపట్టాలని ఈసందర్బంగ ఎం.పి.పి సూచించారు. ద్వారా నిర్దారణ అయింది.

## మాలకొండ ఆదాయం రూ.8.15లక్షలు



**వలేటివారిపాలెం ఏప్రిల్ 29, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించుకున్నారు. ఈ శని వారం సా వ్మిమివారికి రూ.8,15,926 లు మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చ కులు గౌరీశంకర్, నరసింహాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అ ందచేశారు. భక్తుల సందర్శ నతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.5,700లు, కుంకుమార్చన పూజల ద్వా రా రూ.25,240లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.44,850లు,వాహనపూజల వలన రూ.3, 400లు, వివాహాలు రూ.4,000లు, ప్రత్యేకదర్శనం రూ.2,28,500లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.980లు, రూముల అద్దెలు రూ.29,040లు,కవర్లు అమ్మకం వలన రూ. 6,750లు,అన్నదానం నిమిత్తం రూ.2,62,681లు లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2,03,785లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు. ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు భక్తులకు దర్శన ఏర్పాట్లును పర్యవేక్షించారు.

## గిన్నీస్ ఎక్కనున్న మన్‌కీబాత్



**నెల్లూరు ఏప్రిల్ 29, ప్రభాతవార్త-వైద్యం** ప్రధానిమంత్రి నరేంద్రమోదీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన్‌కీబాత్ కార్యక్రమం గిన్నీస్ రికార్డులో ఎక్కనుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి.ఆంజనేయరెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని రామ్మూర్తి నగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో కర్నాటి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్‌కీబాత్ ఈనెల 30వ తారీఖుకి నూరో ప్రసారం కానుందన్నారు. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రసక్తి లేకుండా దేశంలో అట్టడుగు వర్గాల వారు చేస్తున్న చేతివృత్తులతో దేశ ప్రజలకు చేస్తున్న సేవ గురించి మోదీ తెలియ చేస్తారన్నారు. ఉదయం 11గంటల నుంచి 11.30 నిమిషాల వరకు దేశవ్యాప్తంగా ఉన్న భాషల్లో ప్రసారం అవుతుందన్నారు. ప్రతి పౌరుడు రేడియోలో ప్రసారమౌతున్న ఈ కార్యక్రమాన్ని విని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విషయమన్నారు. ఎంపీ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ చేస్తున్న ఆరోపణలు అవాస్తవం అనడం సరికాదన్నారు. కావాలనే మాపై తప్పుడు కేసులు బనాయిస్తుందని అనడంలో ఏ మాత్రం నిజం లేదన్నారు. హత్య కేసును నిష్పక్షపాతం, నిజాయితీతో ప్రతి కోణాన్ని పరిశీలించి విచారించడం హర్షించదగ్గవిషయమన్నారు. వాటల్ ట్రైట్‌తో సీబీఐ కేసును ఫైల్ చేసిందన్నారు. దానితో దోషులు తప్పించుకునే పరిస్థితి ఉండదని, దానివల్ల సీబీఐ విచారణను తప్పుదారి పట్టించుకునేందుకు దోషులు సీబీఐపై అనేక నిరాధారోపణలు చేస్తున్నారని ఆంజనేయరెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో జగన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇసుక, గ్రావెల్, మాదక ద్రవ్యాలేకాక, సామాన్యులపై చేస్తున్న దాడులపై బీజేపీ రాష్ట్ర నాయకత్వ ఆధ్వర్యంలో కొన్ని కమిటీలను ఏర్పాటు చేసి తద్వారా చార్జ్‌షీటును దాఖలు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ స్థానిక పోలీసుస్టేషన్లలో పిర్యాదులు చేయనున్నామన్నారు. ప్రజల మద్దతులో మే 5నుంచి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక కార్యకలాపాలను ఎండగట్టి వైసీపీని ఇంటికి పంపుతామని ఆయన తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో నెల్లూరు నగరాభివృద్ధి పూర్తిగా స్థంబించిపోయిందన్నారు. నగరంలో వైసీపీ కార్పొరేటర్లు ఏకపక్షంగా వ్యవహరిస్తూ గిరిజన మహిళ అని కూడా చూడకుండా ఆమె దాడికి పాల్పడడం దుర్మార్గమన్నారు. మేయర్ స్రవంతి తనపై దాడికి పాల్పడిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేస్తే, తిరిగి ఆమె మీదే దాడికి ఆ కార్పొరేటర్లు రిటర్న్ కంప్లంయింట్ పెట్టి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికార పార్టీ విభేదాలు, ముఠా రాజకీయాలతో నగరాభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. మేయర్ని అడ్డుకోకుండా కలెక్టర్, కార్పొరేషన్ కమిషనర్లు నగరాభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఈ సమావేశంలో కందికట్ల.రాజేశ్వరమ్మ, కాలం.బుజ్జిరెడ్డి, విజయశ్రీ, ప్రసనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అగమ్య గోచరంగా 900 మంది పేద విద్యార్థుల భవితవ్యం

### -సెయింట్ పీటర్,జోసెఫ్ పాఠశాలల మూసివేత దారుణం
### -విద్యాదీక్షలో జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి "గనుకుల" ధ్వజం




**నెల్లూరు,ఏప్రిల్29 ప్రభాతవార్త-విద్య** ఎంతో చరిత్ర కలిగిన సెయింట్ పీటర్స్,సెయింట్ జోసెఫ్ పాఠశాలలను బలవంతా మూసివేసేలా చర్యలు తీసుకుని అందులో చదువుతన్న 900 మంది విద్యార్థులు భవితవ్యాన్ని నిర్వీర్యం చేస్తున్న వైకాపా ప్రభుత్వ చర్యలను తాము తమ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ పేర్కొన్నారు. సెయింట్ జోసెఫ్, సెయింట్ పీటర్ పాఠశాలల మూసివేతను నిరశిస్తూ అందులో చదువుతన్న విదా ్యర్థులకు న్యాయం జరగాలని కాంక్షిస్తూ శనివారం నగరంలోని స్థానిక కపాడిపాలెం ఆర్‌సిఎం చర్చి ఎదురుగా పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఆయన విద్యాదీక్షను నిర వ్హహించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు నగంరలో ఎంతో చరిత్ర కలిగి, వేలమంది విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసిన ఈ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, పాఠశాలల ఉతీర్ణత శాతం అధికంగా ఉన్నా ప్రభుత్వం బలవంతంగా ఈ పాఠశాలలను మూసివేసేలా చర్యలు తీసుకోవడం దారుణమన్నారు. ఈ పాఠశాలల్లో చతువుతున్న సుమారు 900 మంది పైగా విద్యార్థులు పూర్తిగా నిరుపేదలని, ఆయా పాఠశాలల చుట్టుపక్కల కొద్ది కిలోమీటర్ల వరకు మరో పాఠశాల లేదన్నారు. ఓ పాఠశాలను మూసివేయ్యాలంటే అందులో ఉంటే విద్యార్థులను పాస్‌అయ్యేవరకు వేచి ఉండాలని, నూతన అడ్మిషన్స్‌ను ఆపివేయ్యాలని, అయితే ఇక్కడ అధికారులు అటువంటి నిభందలను పాటించటం లేదన్నారు. ఇదే సంఘటలను ఆర్డీఓ దృష్టికి తీసుకువెళ్లితే జిల్లా విద్యాశాఖ అధికారితో మాట్లాడినా ఫలితం లేకపోయిందన్నారు. 900మందికి తాము ఒకే సారి అడ్మిషన్స్ ఇవ్వలేమని వారు తెలపడటం చూస్తుంటే విద్యార్థుల జీవితాలు నాశనం అవుతాయనటంలో సందేహం లేదన్నారు. పైగా పాఠశాలలను కొనసాగించాలని తాము చేపట్టిన దీక్షలకు విద్యార్థుల తల్లిదం డ్రులు వస్తే వారికి సంక్షేమ ఫలాలను రాకుండా అడ్డుకుంటామని వైకాపా నాయకులు బెదిరించటం సిగ్గుచేటన్నారు. ఈరోజు ఆరకి పాఠశాల ఆకరిపనివేళ అని నిర్వాహకులు ప్రకటించం ఎంతో ఆవేదనను కలిగించిందన్నారు. తమ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తమ దీక్షలు, ఆందోళలను ఆపబోమని స్పష్టచేంశారు. నెల్లూరు నగర పరిధిలో సుమారు 900మంది విద్యార్థులు జీవితాలు నాశనం అవుతున్నా, ఈ సంఘటలపై వివిధ ప్రచార మాద్యమాల్లో పదే పదే వార్తను వస్తున్నా స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఇంతవరకు స్పం దించకపోవటం దారుణమన్నారు. పేదల ఓట్లు కావాలని కానీ వారి జీవితాలు నాశనం అవుతున్నా పట్టిం చుకోరా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీలో మూడు రకాల ఉత్తర్వులు ఉన్నా ప్రభుత్వం మాత్రం కేవలం ఎయిడెడ్ పాఠశాలల మూసివేతకే పూనుకోవడం వైకాపా కుట్రపూరిత రాజకీయాలకు ప్రత్యక్ష్య నిదర్శనమన్నారు. ఎట్టి పరిస్థితులోనూ ఈ పాఠశాలలన కోల్పోడానికి తాము అంగీక రించ బోమ న్నారు. పాఠశాలలు ప్రారంబించేవరకు దశలవారీగా ఆందోళలను చేపడతామని స్పష్టంచేశారు. ఈ కార్యక్ర మంలో పార్టీ ఉపాధ్యాక్షులు బద్దెపూడి సుధీర్, కృష్ణాపెన్నా జిల్లా మహిళా కన్వీనర్ కోలా విజ యలక్ష్మీ, రాధమ్మ, లక్ష్మీ మ్మ, కృష్ణవేణి, జాను, మనీషా, అరిగెల సాయిరాం, దశినేటి అనిల్, పసుపులేటి ప్రసా ద్, శ్రీమంత్, అంద్రగడ్డ సుధాకర్, ఈగ సురేష్, నరేష్‌కుమార్, కత్తిరాము, సాయి, బబ్లూ, ప్రవీణ్, మౌ నీష్, ప్రసన్న, ప్రశాంత్‌గౌడ్, వినయ్, పవన్,చిన్నరాయుడు, హేమచంద్రయాదవ్, కార్తీక్, వెంకీ, నాగార్జున, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మన్నేటికోట సబ్‌స్టేషన్ పనులు పున:ప్రారంభం



**ఉలవపాడు,ఏప్రిల్29,ప్రభాతవార్త** ఉలవపాడు మండలం మన్నేటికోటలో భారీ పోలీస్ బందోబస్తు మధ్య మన్నేటికోట విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణపనులు శనివారం తిరిగి ప్రారంభమైయ్యాయి. విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను అక్కడి దళితవాడ ప్రజలువ్యతిరేకిస్తూ పనులను అడ్డుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం నుంచి పనులు ఆగిపోయాయి. దీంతో కందుకూరు పోలీస్ సబ్ డివిజన్ ఇంచార్జి(డిఎస్పీ)వెంకటరమణ ఆధ్వర్యంలో పెద్దఎ త్తున పోలీసులుశనివారంమన్నేటికోటకు వచ్చారు. ముగ్గురు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు,20మంది మహి ళాకానిస్టేబుళ్లు బందోబస్తులో రంగప్రవేశం చేశారు. దీంతో పనులను అడ్డుకుంటున్న ప్రజలు ఎవ్వరూ దగ్గరకి రాలేదు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సబ్‌స్టేషన్ పనులు జరుగుతున్న వారు అడ్డుకుంటే కేసులు పెడతామని పోలీస్ అధికారులు సూచనల మేరకు రాత్రిపగళ్లు విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను కొనసాగించాలని కాంట్రాక్టర్ నిర్మించారు.

## జగనన్న చెప్పింది చేశారు...ప్రజల మద్దతు పొందారు



**కావలి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో జగనన్నకు ప్రజల మద్దతు అనూహ్యంగా వుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 'జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం, నువ్వే జగన్' కార్యక్రమం కావలి నియోజకవర్గంలో విజయవంతంగా పూర్తి చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని కావలి ఎమ్మెల్యే నివాసంలో శనివారం విజయోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ నియోజకవర్గంలో 72 వేల 500 మంది కాల్ చేయడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. జగనన్న బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాలలో నిధుల్ని జమ చేయడం చరిత్ర సృష్టించిందన్నారు. పెన్షన్లు నేరుగా అర్హులకు అందుతున్నాయన్నారు. జగనన్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులందరికి అందాయన్నారు. కావలి నియోజకవర్గంలో ఈ సర్వే సకాలంలో పూర్తి చేయగలిగామన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సిబ్బంది బాగా కష్టపడి పనిచేశారన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో వుంటూ సేవ చేయాలన్నారు. రానున్న ఎన్నికలలో జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిగా గద్దెనెక్కడం ఖాయమన్నారు. గడపగడపకు వెళ్లినప్పుడు ప్రజల హారతులు, పట్టిన బ్రహ్మరథం మరువలేనిదన్నారు. ప్రతి ఒక్కరు మీ వెంటే నడుస్తామని చెప్పడం ఎంతో సంతోషంగా వుందన్నారు. కావలి నియోజకవర్గంలో రానున్న ఎన్నికలలో పెద్ద మెజార్టీతో వైసిపి జెండాను ఎగురవేయాలన్నారు. పని చేసే నాయకుల్ని, కార్యకర్తల్ని ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటానన్నారు. అండగా వుంటానన్నారు. అంకితభావంతో, చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. ప్రజలకు మనం భరోసాతో పాటు నమ్మకాన్ని కల్పించాలన్నారు. కావలి నియోజకవర్గాన్ని, పట్టణాన్ని అభివృద్ధి పథం వైపు పరుగులు తీయిస్తున్నానన్నారు. ప్రతిపక్ష పార్టీల నేతలు విమర్శలు చేయాల్సిందే తప్ప వారి వల్ల ఏమి కాదన్నారు. పీపుల్స్ సర్వే చాలా బాగుందన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అనుకున్న లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్,ఎంపిపి కొండమ్మ, మాజీ ఎంపిపి పర్రి మహేశ్వరి, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి,పొనుగోటి అనూరాధ, కనమర్లపూడి వెంకట నారాయణ, పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, జంపాని రాఘవులు, పరుసు మాల్యాద్రి, నాగేశ్వరమ్మ, షమారహీంబేగం,చెన్ను ప్రసాద్‌రెడ్డి,అయ్యవారు కృష్ణారెడ్డి,షాహుల్ హమీద్, కనపర్తి రాజశేఖర్,నియోజకవర్గంలోని వైసిపినాయకులు,కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

## జెఇఇ మెయిన్స్ ఫలితాలలో నారాయణ విద్యార్థుల హవా



**కావలి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త** నేడు విడుదల చేసిన జెఇఇ మెయిన్స్ ఫలితాలలో కావలి నారాయణ విద్యార్థులు ప్రతిభను చాటిచెప్పారు. శనివారం కావలి నారాయణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగిరెడ్డి విద్యార్థులను అభినందించి మాట్లాడారు. కావలి నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థి సి.హెచ్.వెంకట కార్తీక సాయిమస్తాన్ జాతీయ స్థాయిలో పిడబ్ల్యుడి కేటగిరిలో 36వ ర్యాంక్ సాధించడం గర్వకారణమన్నారు. అలాగే నిన్న ప్రకటించిన ఐపిఇ ఫలితాలలో కూడా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాజా వెంకట హాసనీ 470/465 మార్కులు సాధించిందన్నారు. ఇంటర్మీడియట్‌లో అళహరి విష్ణుప్రియ 1000/987 మార్కులు సాధించిందన్నారు. దాదాపు 20 శాతం మందిపైగా విద్యార్థులు జెఇఇ అడ్వాన్స్ అర్హత సాధించారన్నారు. కళాశాల డీన్ మహేష్, ఎజియం పద్మారెడ్డిలు విద్యార్థులను అభినందించారు.

## జెఈఈ మెయిన్స్‌లో విశ్వసాయి విద్యార్థుల ప్రభంజనం




**నెల్లూరు,ఏప్రిల్29 ప్రభాతవార్త-విద్య** శనివారం విడుదలైన జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో నగరంలోని స్థానిక విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు 72మంది ఉత్తమ ప్రతిభ కనపరిచి జాతీయస్థాయిలో ఎంపికైయ్యారు. టి.యువదీప్ జాతీస్థాయిలో 1097 ర్యాంకు, కె.దివ్యశ్రీ 1198 ర్యాంకులను కైవశం చేసుకున్నారు. అలాగే కె.అఖిల్ 98.99 పర్సంటైల్స్, బివి.జస్వంత్‌రెడ్డి 98.16 పర సంటైల్స్ సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు స్థానిక కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వసాయి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతు జాతీయస్థాయిలో జరిగే జెఈఈ ఫలితాల్లో తమ విద్యార్థులు సత్తాచాటి 1000 లోపు ర్యాంకులు సాదించం గర్వకారణమన్నారు. 19మంది విద్యార్దులు 90కంటే ఎక్కువ పర్సంటైల్స్‌ను సొంతం చేసుకున్నారని, వీరు జూన్ 4న నిర్వహించే జెఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో కూడా తప్పక సత్తా చాటుతారని ఆశాభావం వ్యక్తంచేశారు. వైస్ చైర్మన్ కృష్ణమోహన్ మాట్లాడుతు విద్యార్థుల తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని ఓమ్ముకానివ్వబోమన్నారు. నిరంతం విద్యార్థులపై పర్యవేక్షణ, సీనియర్ అధ్యాపకులచే విద్యాబోధన, అత్యాధునిక టెక్నాలజీ, ఒత్తిడి లేని విద్య తదితర వాటితో తమ విద్యార్థులు ఇంతటి విజయాలు సాధించారని పేర్కొన్నారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేన విద్యాదీక్షకు జిల్లా చిరంజీవి యువత మద్దతు




**నెల్లూరు,ఏప్రిల్29 ప్రభాతవార్త-విద్య** సెయింట్ పీటర్స్, సెయింట్ జోసెఫ్ పాఠశాలల మూసివేతను నిరశిస్తూ జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ శనివారం స్థానిక కపాడిపాలెం ఆర్‌సిఎం ఎదురుగా చేపట్టిన జనసేన విద్యాదీక్షకు జిల్లా చిరంజీవి యువత నాయకులు మద్దతు తెలిపారు. దీక్ష నిర్వహిస్తున్న శిబిరాన్ని జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు మార్కెట్ సురేష్ సందర్శించి దీక్ష చేపడుతున్న గునుకులకు, విద్యార్థులు, విదా ్యర్థుల తల్లిదండ్రులకు వారి మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చరిత్రకలిగిన పాఠశాలలను మూసివేసేందుకు ప్రభుత్వం పూనుకోవటం దారుణమన్నారు. 900విద్యార్థులకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపకుండా ఇటువంటి చర్యలు తీసుకోవటం సరైన పద్దది కాదన్నారు. వెంటనే ప్రభుత్వం ఈ చర్యలను ఉపసింహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువత నాయకులు రాజు, వెంకటేష్, సుభానీ, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు



**సైదాపురం ఏప్రిల్ 29 ప్రభాతవార్త** ప్రజాసంక్షేమమే ధ్యేయంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని తిరుపతి వైసిపి జిల్లా అధ్యక్షులు,వెంకటగిరి నియోజకర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని తోచం,కృష్ణారెడ్డిపల్లి గ్రామంలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర భ్ంగా ప్రతి ఇంటికి తిరుగుతు వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తు ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తు బుక్‌లేట్‌ను లబ్దిదారులకు అందించారు. రాష్ట్ర నతృకళా సంగీత అకాడమి చైర్మన్ పొట్ట్టేళ్ల శిరిషా,జెసిఎస్ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్,ఎంపిడిఓ ఎం వెంకటే శ్వర్లు,తహసిల్దారు విజయలక్ష్మీ పార్టీనాయకులు ప్రభాకర్‌రెడ్డి,రాంగోపాల్‌రెడ్డి,జనార్దన్‌రాజు, మాలకొండారెడ్డి, శివయ్యానాయుడు, శేఖర్‌నాయుడు సురేష్ బాబు,అభిరాజు,సుబ్బారెడ్డి,శివరామయ్య,వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల హక్కుల సాధనకోసం ప్రాణత్యాగానికైనా సిద్ధమే



**పొదలకూరు ఏప్రిల్ 29 ప్రభాతవార్త** రేషన్ డీలర్ల హక్కుల సాధనకోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నామని నెల్లూరు జిల్లా రేషన్ డీలర్ల సంఘం అద ్యక్షులు సుదర్శన రమేష్ అన్నారు. శనివారం పొదలకూరులోని పౌరసరఫరా గౌడౌన్ వద్ద పొదలకూరు ,చేజర్ల,మనుబోలు రేషన్ డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీలర్లకు ఆయనను శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సుదర్శన్ రమేష్ మాట్లాడుతు రేషన్ డీలర్ల రాష్ట్ర అధ్యక్షులు మాల్యాద్రి వెంకట్రావ్ ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించామని అన్నారు. జిల్లాలో పలుచోట్ల ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తు డీలర్లకు భరోసా ఇస్తున్నామని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు ఆశావర్కర్లు మాదిరి డీలర్లకు కూడా గౌరవ వేతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 29 వేల మంది రేషన్ డీలర్లు ఉన్నారని అందరికి గౌరవ వేతనం అందే వరకు పోరాటం చేస్తామని అన్నారు. అలాగే ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి డీలర్లకు సరైన తూకంతో సరుకులు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. డీలర్లకు దిగుమతి కూలీలు చెల్లించడంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క పొదలకూరు మండలానికి సంబంధించి గత రెండు నెలలుగా ఐసిడిఎస్ ,మిడ్డే మిల్స్ విభాగాల నుండి దిగుమతి కూలీలు సుమారు 3 లక్షల రూపాయలు రావాలన్నారు. ఆదరైజేషన్ గల డీలర్లకే సరుకులు పంపిణ చేయాలన్నారు. రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించకపోతే త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా దిగుతామని అన్నారు. ఈకార్యక్రమంలో పొదలకూరు,చేజర్ల,మనుబోలు మండలాల డీలర్లు పాల్గొన్నారు.

## చారిత్రాత్మకంగా జగనన్నే మా భవిష్యత్




**వింజమూరు, ఏప్రిల్29ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం నాలుగేళ్ళ పరిపాలన అనంతరం ఏప్రిల్ 7వ తేదీ నుండి రాష్ట్ర వ్యా ప్తంగా చేపట్టిన జగనన్నే మా భవి ష్యత్ కార్యక్రమం చారిత్రాత్మకంగా నిలిచిందని కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి పేర్కొ న్నా రు . శనివారం వింజమూరు లోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో జగనన్నే మా భవిష్యత్తు ముగింపు కార్యక్ర మం సందర్భంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి నాయకులు,ముఖ్యనేతలు, సోషల్‌మీడియా కన్వీ నర్లు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో వంటేరు వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్నే మా భవిష్యత్తు మెగా సర్వేను చేపట్టిందన్నారు. సర్వే ప్రారంభం నుండి 1.45కోట్ల కుటుంబాలు ఈ సర్వేలో పాలుపంచుకున్నాయన్నారు. జగనన్న ప్రభుత్వానికి మద్ధతుగా 1.1 కోట్లకు పైగా మిస్‌డ్ కాల్ ఇచ్చి ప్రభుత్వానికి తాము మద్ధతుగా నిలుస్తామని రాష్ట్ర ప్రజలు చెప ్పడం ఎంతో గర్వకారణమన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుండి తాను సుదీర్ఘ పాద యాత్రలోప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరు స్తూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో ఒక సభ్యుడిగా నిలిచాడనడానికి జగనన్నే మా భవిష్యత్ కు ప్రజలు అందించిన మద్ధతు చారిత్రాత్మ కమే నన్నారు. ఈ మెగా పీపుల్ సర్వేను చూసి ప్రతిపక్షాలకు వెన్నులో వణుకుపుడుతుందన్నారు. ఈకార్యక్ర మాలను క్షేత్ర స్థాయిలో వైఎస్ఆర్‌సిపి క్యాడర్ నిబద్ధత, పట్టుదలతో పారదర్శకంగా పనిచేశారన్నారు. అద్భుతమైన ఫలితాలతో దేశంలోని ఏ రాజకీయ పార్టీ చేపట్టలేనంత అతి పెద్ద మెగా పీపుల్స్ సర్వే గా నిలుస్తుందన్నారు . కుల,వర్గ , రాజకీయాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా భారీ స్థాయిలో ప్రజలు పాల్గొన్నందున సర్వేకు అపూర్వ స్పందన వచ్చిం దన్నారు . అనంతరం రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డిమాట్లాడుతూ రాష్ట్రంలో మానమ్మకం నువ్వే జగనన్న , మా భవిష్యత్ నువ్వే జగనన్న నినాదం మారుమ్రోగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అవినీతి రహిత మధ్యవర్తిలేని సంక్షేమ , అభివృద్ధి పాలనను వైఎస్ఆర్ ప్రభుత వ్ం అందిస్తుందన్నారు. ఈరెండింటికి కారణం జగనన్న తెచ్చిన సంస్కరణలేనని ప్రజలు నమ్ము తున్నారన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రజల సంక్షేమానికి వైఎస్ఆర్‌సిపి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంద న్నారు. సర్వే ఫలితాలు ప్రభుత్వ నిబద్ధతకు , ప్రజల నుంచి వచ్చిన ధృవీకరణ జగనన్నపై విశ్వసనీయతకు రుజువుగా నిలుస్తాయన్నారు. జగనన్న పై ప్రజలకున్న నమ్మకాన్ని తెలియజేసినందుకు రాష్ట్ర ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. మళ్ళీ వచ్చే ఎన్నికల్లో 175కు 175సాధించడం తమ ముందున్న కర్తవ్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త ఉండాలన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో తిరిగి 30వేల మెజార్టీతో వైసిపి ఎమ్మెల్యేను గెలిపించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మాజీ కన్వీనర్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, పల్లాల కొండారెడ్డి, నాయకులు గణపం రమేష్‌రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి,చలమారెడ్డి, మహ్మదాలి, కాటం రవీంద్రరెడ్డి, పాలూరు మాల్యాద్రిరెడ్డి , చలమారెడ్డి, దుగ్గిరెడ్డి గురవారెడ్డి, అల్లూరురాజు, ఆంద్రా బాలగురవారెడ్డి, చేజర్ల జయంత్‌రెడ్డి, చిమిలి రాజేంద్రప్రసాద్, బొడ్డు అనూరాధ, వై.వెంకట్రావ్, మేదరమెట్ల శివలీల, ఇందిరమ్మ, గోగినేని శ్రీనివాసులునాయుడు, షేక్ తాటిచెట్ల కాలేషా ,నియోజకవర్గంలోని అన్ని మండలాల వైసిపి జడ్పీటిసి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, మండలాధ్యక్షులు, మండల పార్టీ కన్వీనర్లు, సోషల్ మీడియా కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్‌కు వేదగిరి బ్రహోత్సవాల ఆహ్వానం



నెల్లూరు సిటీ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త నెల్లూరుజిల్లా నెల్లూరు రూరల్ మండలం నరసింహకోండ శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానంలో ఏప్రిల్30వ తేదీ నుంచి మొదలు కానున్న వార్షిక బ్రహోత్స వాలకు మాజీమంత్రి,సిటి ఎమ్మెల్యేఅనిల్‌కుమార్‌యాదవ్‌ను ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, కార్యనిర్వహణాధికారి వి.గిరికృష్ణ ఆహ్వానించారు. ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి ఆహ్వానపత్రిక అందజేశారు. ట్రస్ట్‌బోర్డు సభ్యులు పాములూరు మల్లికార్జునరెడ్డి,ప్రధాన అర్చకులు భాస్కరచార్యులు,అర్చకులు కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

## సన్నపురెడ్డి పెంచలరెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు



**నెల్లూరు సిటీ,ఏప్రిల్29,ప్రభాతవార్త** వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సన్నపురెడ్డి పెంచలరెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు నగరం 6వ డివిజన్ సాలి వీధి, కంసాలివీధి, పప్పులవీధి, తదితర ప్రాంతాల్లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం 112వ రోజు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైయస్సా ర్‌సీపీ అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించా రు. స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నామ న్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమాలు,చేస్తున్న అభివృద్ధిని చూసి 2024లో మళ్ళీ జగనన్నకు,తనను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాలివీధిలో 20లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సైడ్ కాలువలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ మద్దినేని మస్తానమ్మ,వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.